# ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక



**ఘట్కేసర్,మార్చి 22 (నేటి ప్రస్థానం):**

- **ముస్లింలకు రంజాన్ పవిత్ర మాసం**
- **తోటకూర వజ్రేష్ యాదవ్**

ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శని వారం ఘట్కేసర్ మున్సిపాలిటీ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాద వ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం "బి" బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు మామి డ్ల ముత్యాలు యాదవ్,మాజీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అంజయ్య, ఘట్కేసర్ మున్సిపాలి టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీ వ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆంజనేయస్వామి విగ్రహ ఏర్పాటుకు లక్ష రూపాయల విరాళం



**కూకట్ పల్లి,మార్చి 22(నేటి ప్రస్థానం):**

కూకట్‌పల్లిలోని శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శ్రీఆంజనేయ స్వామి వారి విగ్రహ ఏర్పాటుకు కూకట్ పల్లి లో నివాసం ఉండే అశోక్ రమా దేవిలు లక్ష రూపాయలు విరాళాన్ని శనివారం అందజేశారు.కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షం లో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ ఛైర్మెన్ తులసి రావుకు లక్ష రూపా యల చెక్కును అశోక్ అందజేశారు.ఈ సందర్భంగా విగ్రహ దాత అశోక్ మాట్లాడుతూ ఆంజనేయుడి విగ్రహ ప్రతిష్టాపన కోసం తన వంతు సహాయంగా లక్ష రూపాయలను ఆలయ కమిటీకి అందించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచ నీటి దినోత్సవ ర్యాలీ

**ఆదిలాబాద్ :** ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని తలమడుగు మండలం సుంకిడి ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం ర్యాలీ తీశారు. నీటి ఆవశ్యకతను తెలియజేస్తూ నినాదాలతో హోరెత్తించారు. గ్రామ నడిబొడ్డున మందిరం వద్ద ఉన్న కూడలిలో నీటిని పొదుపుగా వాడుతామని విద్యార్థులు,ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం బీ గజానన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాలవికాస కేంద్రం సమన్వయకర్త ప్రసూన్ రెడ్డి మాట్లాడారు. తమ సంస్థ బాలవికాస ద్వారా జిల్లాలో అనేక గ్రామాల్లో శుద్ధ జలాలను అందిస్తూ ప్రజల దాహార్తిని ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం వాణి, ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, సుకుమార్ పెట్కులే, ఆర్ సుజాత, సత్యనారాయణ, పీడీ నాందేవ్, విద్యార్థులు పాల్గొన్నారు.







# విద్యార్థుల శారీర దృఢత్వానికి క్రీడలు ఉపయోగం:ఎమ్మెల్యే

**నాగారం,మార్చి 22(నేటి ప్రస్థానం) :**

- **రాంపల్లిలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం**

విద్యార్థుల శారీరక,మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామ కూర మల్లారెడ్డి అన్నారు.నాగారం మున్సి పాలిటీ పరిధిలోని రాంపల్లి బీరప్ప దేవాల యం వద్ద శనివారం వాలీబాల్ టోర్న మెంట్ కార్యక్రమాన్ని స్థానిక నాయకులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై టోర్నమెంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత చదువు తోపాటు క్రీడలలో ముందుండాలని కోరారు. స్థానిక నాయకులు ఇలాంటి మంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందు కు వారిని అభినందించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు షీల్డ్ కప్ అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కౌకుంట్ల అనంతరెడ్డి,మాజీ మేడ్చల్ జిల్లా మార్కెటింగ్ డైరెక్టర్ గండి అంజయ్య గౌడ్,పార్టీ పట్టణ అధ్యక్షులు తేళ్ళ శ్రీధర్,మచ్చ శ్రీనివాస్ గౌడ్,వర్కాల పెద్దయ్య గౌడ్,గ్రామ ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మృతి చెందిన శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**నాగారం,మార్చ్ 22(నేటి ప్రస్థానం):**

నాగారం మున్సిపాలిటీ 16వ వార్డు మాజీ కౌన్సిలర్ బదనపురం శ్రీనివాస్ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి శనివారం పరామర్శించా రు. కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కౌకుట్ల అనంతరెడ్డి,గూడూరు సబిత ఆంజ నేయులు గౌడ్,పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీధర్,సంపత్, శ్రీకాంత్ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో ప్రతి పల్లెల అభివృద్ధి

**నేరడిగొండ :** ప్రజా పాలనలో అభివృద్ధి పథంలో ప్రతి పల్లె నడుస్తుందని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ బోథ్ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. మండలంలోని కొర్టికల్ (బీ), కొర్టికల్ (కే), లింగట్ల గ్రామ పంచాయతీ పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీల పనులకు శనివారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో మంత్రి సీతక్క సహాయంతో నియోజక వర్గానికి 12 కోట్ల రూపాయలతో నిధులు తెచ్చామని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గూడెంలో రోడ్లు వేసే బాధ్యత తీసుకుంటానని అన్నారు. మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రంలో మండల అధ్యక్షులు, బోథ్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఆడే వసంత్, సీనియర్ నాయకులు ఏలేటి రాజు రెడ్డి, బోథ్ ఏఎంసీ మాజీ చైర్మన్‌నారాయణ్ సింగ్ , బోథ్ యువజన అధ్యక్షులు బద్దం పోతా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కైలాష్, కెవల్ సింగ్, కర్తర్ సింగ్, ప్రేమ్ సింగ్, బజన్ లాల్, చాలన్ సింగ్,కిషన్, ఇంధల్, అందూసింగ్, పులి సురేష్, గోవింద్, గోబీ ప్రేమ్ సింగ్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు